క్యూఆర్ కోడ్ పత్రాలను విడుదల చేస్తున్న సిపిఎం నాయకులు

స్మార్ట్ మీటర్లు, ట్రూఅప్ ఛార్జీలను రద్దు చేయాలి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.రాంభూపాల్

ప్రజాశక్తి-అనంతపురం

స్మార్ట్ మీటర్లతోపాటు ట్రూ అప్ ఛార్జీలను వెంటనే రద్దు చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.రాంభూపాల్ డిమాండ్ చేశారు. బుధవారం నగరంలోని సిపిఎం జిల్లా కార్యాలయంలో స్మార్ట్ మీటర్లు, ట్రూఅప్ ఛార్జీలు, సెకీ ఒప్పందాలను రద్దు చేయాలని ప్రభుత్వానికి అర్జీ పెట్టాలని కోరుతూ క్యూ ఆర్ కోడ్ పోస్టర్‌ను విడుదల చేశారు.ఈ సందర్భంగా వి.రాంభూపాల్ మాట్లాడుతూ అధికారంలోకి రాకముందు ప్రస్తుత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ స్మార్ట్‌మీటర్లను పగలగొట్టండి పిలుపునిచ్చారని గుర్తు చేశారు. దీనికితోడు విద్యుత్ ఛార్జీలు పెంచమని ఎన్నికల ముందు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక తుంగలో తొక్కుతూ స్మార్ట్ మీటర్లు బిగింపుతోపాటు విద్యుత్ ఛార్జీలు పెంచారన్నారు. ఈ స్మార్ట్ మీటర్లను కమర్షియల్ కనెక్షన్లకు బిగిస్తున్నారన్నారు. అపార్ట్‌మెంట్లకు బిగించడానికి సిద్ధం చేస్తున్నారు. రాబోవు కాలంలో ఇంటి వినియోగదారులు, రైతుల మోటార్లకు కూడా స్మార్ట్ మీటర్లు బిగిస్తారన్నారు. దీనివల్ల విద్యుత్ భారం పెరుగుతుందన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి సెకీ ఒప్పందాలను రద్దు చేయాలని, స్మార్ట్ మోటార్లను బిగింపు ఆపాలని, ట్రూఅప్ ఛార్జీలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకతను తెలియచేయాలని విద్యుత్ వినియోగదారులకి పిలుపునిచ్చారు. సెల్‌ఫోన్‌లో క్యూఆర్ కోడ్ ను క్లిక్ చేస్తే ప్రభుత్వానికి మీ వ్యతిరేకతను తెలుస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఓ.నల్లప్ప, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.బాలరంగయ్య, ఎస్.నాగేంద్రకుమార్, ఆర్.చంద్రశేఖర్‌రెడ్డి, వి.రామిరెడ్డి, ఎం.కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

క్షయవ్యాధి నిర్మూలనకు కృషి

అనంతపురం కలెక్టరేట్ : జిల్లాలో క్షయ వ్యాధిని నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపునిచ్చారు. టిబి ముక్త్ భారత్ అభయాన్ కార్యక్రమంలో భాగంగా జిల్లా క్షయ నివారణా అధికారి డాక్టర్ అనుపమ జేమ్స్ ఆధ్వర్యంలో తన క్యాంపు కార్యాలయంలో క్షయ వ్యాధి నివారణ, చికిత్స విధానంపై అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా ఎమ్మెల్యే కార్యాలయానికి వచ్చిన ప్రజలు, సందర్శకులు, అధికారులు, టీడీపీ నేతలతో క్షయ వ్యాధి నిర్మూలనకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మెంబర్ గంగారామ్, రాష్ట్ర వాల్మీకి పెడరేషన్ డైరెక్టర్ పిఎల్ఎన్ మూర్తి పాల్గొన్నారు.

'శ్రీరామిరెడ్డి' కార్మికుల సమస్యలు పట్టవా..?

పాదయాత్రలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి. ఓబులు

అంబేద్కర్ విగ్రహం వద్ద పాదయాత్రలో మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి. ఓబులు

ప్రజాశక్తి - కళ్యాణదుర్గం టౌన్

శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం కార్మికుల సమస్యలు పాలకులకు, అధికారులకు పట్టవా అని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి. ఓబులు ప్రశ్నించారు. శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం కార్మికులకు నెలల తరబడి అందాల్సిన వేతనాలపై 87 రోజులుగా సమ్మె చేస్తున్న పాలకులు, అధికారులు ఎందుకు న్యాయం చేయలేదని నిలదీశారు. దీనిని నిరసిస్తూ బుధవారం కళ్యాణదుర్గం నుంచి కలెక్టరేట్ వరకు కార్మికులు, ప్రతిపక్షాలు, ప్రజాసంఘాలు, ప్రజలు, సర్పంచులు, ఎంపీటీసీల మద్దతుతో పాదయాత్రను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల కోసం పాదయాత్ర చేస్తుంటే పోలీసులు అనుమతి ఇవ్వకపోవడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ముందుగానే పోలీసుల అనుమతి కోరిన పట్టించుకోలేదని ఉదయం నుంచి పాదయాత్రకు అనుమతి విషయంలో డీఎస్పీ రవిబాబుతో చర్చించిన ఫలితంలేదని మండిపడ్డారు. పోలీసులు అనుమతులు ఇవ్వకపోయిన పాదయాత్రను కొనసాగిస్తామని స్పష్టం చేశారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి పాదయాత్రను మొదలు పెట్టగానే వైసిపి ట్రేడ్‌యూనియన్ నాయకులు ప్రకాష్, వైఎస్ఆర్‌సిపి కన్వీనర్లు గోళ్ల సూరి, పాలబండ్ల చంద్రశేఖర్, మున్సిపాలిటీ నాయకుడు మురళి, ఎంఆర్‌పిఎస్ నాయకుడు గురుమూర్తి, కాంగ్రెస్ నాయకులు కొలిమి దాదాపీర, ఈశ్వర్‌ప్రసాద్, బోయ నాగరాజు, యువరాజ్యం అధ్యక్షుడు లాయర్ అలెగ్జాండర్లు పాదయాత్రకు సంఘీభావం తెలపడంతో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఓబులు హర్షం వ్యక్తం చేశారు. శ్రీరామిరెడ్డి తాగునీటి పథకంలోని వివిధ నియోజకవర్గాల్లో వివిధ ఫేసులలో పనిచేస్తున్న కార్మికులకు నెలల తరబడి వేతనం, పిఎఫ్ ఇవ్వకుండా అన్యాయం చేస్తున్నారని వాపోయారు. కళ్యాణదుర్గం, రాయదుర్గం నియోజకవర్గాల్లో పనిచేసే కార్మికులకు పాక్షికంగా కొంత వేతనం ఇచ్చారే తప్ప ఎక్కడా న్యాయం జరగలేదన్నారు. జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్ వేతనాలు ఇచ్చామని చేసిన ప్రకటన పూర్తి అవాస్తవమన్నారు. ఏయే పరిధిలో పనిచేసే కార్మికులకు ఎన్నినెలల వేతనం, ఎన్నినెలల పిఎఫ్ ఇవ్వాలనే విషయాన్ని వివరించి చెప్పారు. రెండు సార్లు కలెక్టర్లతో చర్చలు జరిగాయని , రెండోసారి ఎమ్మెల్యే సురేంద్రబాబు, విప్ కాలవ శ్రీనివాసులు చర్చలో వున్నారని అన్నారు. లక్షలకోట్లు ఖర్చు పెడుతున్న ప్రభుత్వం కూలీ వేతనంతో పనిచేసే కార్మికులకు నెలనెల వేతనం ఇవ్వకపోతే వారి కనీస అవసరాలు ఎలా తీరుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రులు, ఎమ్మెల్యే, ఎంపీలు,ఎమ్మెల్సీలు, అధికారులు నెలనెల వేతనాలు తీసుకుంటున్నారా లేదా అని నిలదీశారు. జిల్లాలో ముగ్గురు మంత్రులు, ఒక విప్ ఒక్కొక్కరు కోటి రూపాయాలు ఇచ్చినా కార్మికుల బకాయి వేతనాలకు సరిపోతుందన్నారు. అనంతరం రైతు సంఘం నాయకుడు బీహెచ్‌రాయుడు, సీపీఎం పట్టణ నాయకుడు రంగనాథ్, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అచ్చుత్ ప్రసాద్, శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం యూనియన్ నాయకులు వన్నూర్‌స్వామి, సతీష్, రాము, వైసిపి ట్రేడ్‌యూనియన్ నాయకులు ప్రకాష్ తదితరులతో కలిసి పాదయాత్రగా బయలుదేరి వెళ్లారు.

ఉనికి కోసమే హరీష్‌రావు పాట్లు

రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

ప్రజాశక్తి-అనంతపురం

బిఆర్ఎస్‌లో ఉనికి కోసమే హరీష్ రావు బనకచెర్లకు వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ విమర్శించారు. కూడేరులో జరిగిన ప్రభుత్వ కార్యాలయంలో పాల్గొన్న సందర్భంలో తనతో కలసి మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. బనకచెర్ల వలన ఎవరికి నష్టం లేదని తెలిపారు. గతంలో కె.చంద్రశేఖర్‌రావు, జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రులుగానున్న సమయంలోనూ దీనిపై రెండు రాష్ట్రాలు కలసి పనిచేస్తామని ప్రకటించారని గుర్తు చేశారు. ఇప్పుడు మాత్రం హరీష్‌రావు దాని వలన నష్టం జరుగుతుందని ప్రజల్లో అపోహలు కల్పించి తన ఉనికిని నిలబెట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ఈ విషయంలో కెటిఆర్ ఇంత వరకు ఏమి మాట్లాడలేదన్న విషయం గ్రహించాలని చెప్పారు. వృధాగా సముద్రంలో పోతున్న నీళ్లనే ఆంధ్రప్రదేశ్ వాడుకుంటుందని పేర్కొన్నారు.

నిండుకుండలా ఉన్న తుంగభద్ర జలాశయం, (ఇన్‌సెట్‌లో) రెండు గేట్ల ద్వారా కిందికి వెళ్తున్న నీరు

తుంగభద్ర జలాశయానికి పోటెత్తిన వరద

ప్రజాశక్తి-బొమ్మనహాల్

జిల్లాకు వరప్రధాయినిగా ఉన్న తుంగభద్ర జలాశయానికి వరద పోటెత్తుతోంది. ఎగువ ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తుండటంతో తుంగభద్ర జలాశయానికి 32,722 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. ప్రస్తుతం జలాశయంలో 76.912 టీఎంసీలు నీరు నిల్వ ఉంది. దీంతో రెండు షెటర్ల ద్వారా వెయ్యి క్యూసెక్కుల నీటిని కిందికి వదులుతున్నట్లు జలాశయం అధికారులు తెలిపారు. భారీగా నీరు వచ్చి చేరుతుండటంతో జలాశయం నిండుకుండలా ఉంది.

ఐఎఎల్ ఆధ్వర్యంలో మోడల్ టెస్టు

ప్రజాశక్తి-అనంతపురం

ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్సు (ఐఎఎల్) ఆధ్వర్యంలో జూనియర్ సివిల్ జడ్జీ మోడల్ టెస్టును బుధవారం నాడు అనంతపురం నగరంలోని కోర్టు ఆవరణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎఎల్ జిల్లా అధ్యక్షులు ఎస్.అబ్దుల్ రసూల్, జిల్లా ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ మాట్లాడుతూ ఈ నెలలో జూనియర్ సివిల్ జడ్జీ పరీక్షలు జరుగనున్న నేపథ్యంలో ఈ మోడల్ టెస్టును నిర్వహించినట్లు తెలిపారు. పరీక్షకు హాజరయ్యే వారిలో మానసిక ధైర్యాన్ని నింపేందుకు ఇది దోహదపడుతుందని చెప్పారు. వృత్తిపరమైన సమస్యలపై పోరాడటమే కాకుండా వారికి అవసరమైన శిక్షణ, తోడ్పాటు అందివ్వడంలోనూ ఐఎఎల్ కృషి చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు జె.రాజారెడ్డి, ఎల్.నరసింహ, ప్రసాద్, యం.నారాయణస్వామి, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ధర్మసింగ్ నాయక్, నాగార్జున గుప్తా, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పేలవంగా 'పొలం పిలుస్తోంది'

మొక్కుబడిగా కొనసాగుతున్న అవగాహన
పత్తాలేని అనుబంధ శాఖల అధికారులు
తూతూ మంత్రంగా సదస్సులు

ప్రజాశక్తి-తాడిపత్రి రూరల్

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పొలం పిలుస్తోంది కార్యక్రమం క్షేత్రస్థాయిలో పేలవంగా సాగుతోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి రైతులను రాజుగా చూడాలనే ఉద్దేశంతో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తోంది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక, మార్కెటింగ్ శాఖలతో పాటు ఇరిగేషన్, ప్రజాప్రతినిధులు పాల్గొనాల్సి ఉంది. వీరితోపాటు రైతు మిత్ర సంఘాలు, భూసార పరిరక్షణ అధికారులు హాజరై వ్యవసాయ అభివృద్ధికి అవసరమైన సలహాలు, సూచనలు ఇవ్వాల్సి ఉంది. అయితే క్షేత్రస్థాయిలో ఇందుకు విరుద్ధంగా సాగుతోంది. వ్యవసాయ శాఖ అధికారులు మినహా మిగిలిన శాఖల వారు చుట్టపుచూపుగా వస్తున్నారని గ్రామాల్లో రైతులు అంటున్నారు. కొన్ని శాఖల అధికారులు కనీసం కనిపించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

ఫొటోలతో సరి..

ప్రతి మంగళ, బుధవారాల్లో రెండు గ్రామాల్లో వారానికి నాలుగు గ్రామాల చొప్పున జరిగే పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పొలాలను పరిశీలించి అభ్యుదయ రైతులను ప్రోత్సహించాల్సి ఉంది. తాడిపత్రి మండలంలో 25 వేల ఎకరాల్లో సాగు భూమి ఉండగా 2024-25 ఏడాదికి సెప్టెంబర్ 24 నుంచి ఈ కార్యక్రమం ప్రారంభం కాగా నాటి నుంచి నేటి వరకు కొనసాగుతూనే ఉంది. ఈ క్రమంలో వ్యవసాయ అధికారులు మాత్రమే హాజరవుతుండగా.. ఏ రోజు ఏ గ్రామంలో కార్యక్రమం జరుగుతుందో గ్రామాల్లో రైతులకు సమాచారం లేకపోవడంతో రైతులు ఎవరి పనుల్లో వారు ఉంటున్నారు. దీంతో వ్యవసాయ అధికారులు షెడ్యూలు ప్రకారం ఆ గ్రామానికి వెళ్లి అటుగా వచ్చి వెళ్తున్న రైతులను, వారికి పరిచయం ఉన్న రైతులను కూర్చోబెట్టి ఫొటోలకు ఫోజులు ఇచ్చేసి మమ అనిపిస్తున్నారు. దీంకి తోడు వ్యవసాయ శాస్త్రవేత్తలు ఎప్పుడో ఒకసారి మెరుపుతీగలా వచ్చి వెళ్లిపోతున్నారు. దీంతో సమర్థంగా పొలంబడి జరగడంలేదని రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమ నిర్వహణకు త్వరలో బడ్జెట్ కేటాయింపు జరగనున్నందున దీని అమలు తీరుపై ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నదాతలు కోరుతున్నారు.

ఊరుచింతల గ్రామంలో బుధవారం నిర్వహించిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు

కమిటీల ఏర్పాటులోనూ కలహామే..!

మారని శింగనమల టిడిపి తీరు
టుమెన్ కమిటీ సభ్యులు వాకౌట్

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

టిడిపి శింగనమల నాయకుల తీరు మారలేదు. అధికారం లేనప్పటి నుంచి ఇప్పటి వరకు నేతల మధ్య గ్రూపు తగాదాలు ఇప్పటికీ కొనసాగుతూనే ఉన్నాయి. మహానాడు అయిపోయిన నేపథ్యంలో గ్రామ, మండల స్థాయి కమిటీల ఏర్పాటు ప్రక్రియ ఆ పార్టీలో నడుస్తోంది. ఈ మేరకు ప్రతి నియోజకవర్గానికి ప్రత్యేకంగా పరిశీలకులను కూడా నియమించారు. వారి సమక్షంలో కమిటీల ఏర్పాటు జరగాల్సి ఉంది. ఇందులో భాగంగా శింగనమల నియోజకవర్గం పరిధిలో కమిటీల ఏర్పాటు కోసం బుధవారం అనంతపురం నగరంలోని ఆర్అండ్‌బి అతిథి గృహంలో ఆ నియోజకవర్గ నేతలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమయంలో ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, టుమెన్ కమిటీ సభ్యుల మధ్య విభేదాలు మరోమారు తలెత్తాయి. తమ మాట చెల్లుబాటు కావడం లేదంటూ టుమెన్ కమిటీ సభ్యులుగానున్న ముంటిమడుగు కేశవరెడ్డి, ఆలం నరసానాయుడులతోపాటు, మాజీ జడ్పిటిసి సభ్యులు రామగలింగారెడ్డి సమావేశం నుంచి వాకౌట్ చేశారు. ఆ సమయంలో నియోజకవర్గంలోని పలువురు నాయకులు బాహాటంగానే విమర్శలు చేస్తూ బయటకు వెళ్లడం కనిపించింది. అనేక ఏళ్లుగా పార్టీ కోసం కష్టపడి పనిచేస్తే తగిన గుర్తింపు లేదంటూ అసంతృప్తి వ్యక్తం చేశారు. వారికి ఇష్టమెచ్చిన వారికే పదవులిస్తున్నారని మండిపడ్డారు. అంతేకాకుండా వారనుకున్న వారికే డీలర్‌షిప్పులు, ఫీల్డు అసిస్టెంట్లు అన్నీ ఇచ్చుకున్నారని ఆరోపించారు. వారు వాకౌట్ చేసిన తరువాత కూడా పరిశీలకుల సమక్షంలో సమావేశం కొనసాగడం గమనార్హం. అయితే కమిటీల ఏర్పాటుపై ఏ నిర్ణయం తీసుకుంటారన్నది ఆసక్తికరంగా మారింది.

ఆది నుంచి గ్రూపు తగాదాలు

శింగనమల నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీలో గ్రూపు తగాదాలు ఆది నుంచి నడుస్తూనే ఉన్నాయి. 2019లోనూ ఇదే రకంగా కొనసాగడంతో నియోజకవర్గ ఇన్‌ఛార్జి కూడా లేకుండానే టుమెన్ కమిటీని ఏర్పాటు చేసి కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం 2024 ఎన్నికల్లో బండారు శ్రావణికి టిక్కెట్ ఇచ్చారు. ఆ సమయంలో టుమెన్ కమిటీ సభ్యులు సహకరించమని చెప్పే వీడియోలు సోషియల్ మీడియాలో చక్కర్లు కొట్టాయి. అయితే ముఖ్యనేతలు చెప్పి సర్దుబాటు చేశారు. ఆ ఎన్నికల్లో టిడిపి గెలుపొందింది. రాష్ట్రంలోనూ పార్టీ అధికారంలోకి రావడంతో ఇక సమస్యలు సద్దుమణుగుతాయని భావించారు. కాని సర్దుబాటు కావడం లేదు. నేతల మధ్య పోరు మరింత తీవ్రమైంది. పదవులు తమ మద్దతుదారులకు ఇవ్వాలంటే తమ మద్దతుదారుల కంటూ పోటీ పడుతున్నారు. ఈ గ్రూపుల మధ్య నియోజకవర్గంలో అనేక చోట్ల సమస్యలు ఎక్కడివక్కడే ఉండిపోయాయి. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి వచ్చిన సమయంలోనూ బాహాటంగానే గొడవ జరిగింది. ఇప్పుడు కమిటీల సమయంలోనూ గొడవ చోటు చేసుకుంది. నేతల మధ్య సమన్వయం లేకపోవడంతో క్షేత్ర స్థాయిలో కార్యకర్తలు నలిగిపోతున్నారని తమ ఇబ్బందులు సమస్యలు ఎవరితో చెప్పుకోవాలో కూడా తెలియక ఇబ్బందులు పడుతున్నామని పార్టీ కార్యకర్తలు వాపోతున్నారు.

కూడేరు మండలం జయపురంలో పోస్టర్లను విడుదల చేస్తున్న మంత్రి పయ్యావుల కేశవ్

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'సుపరిపాలనలో తొలిఅడుగు-ఇంటింటికీ టిడిపి' కార్యక్రమం జిల్లావ్యాప్తంగా ప్రారంభమైంది. ఇందులో భాగంగా ఎమ్మెల్యేలు, టిడిపి నాయకులు ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి అమలు చేస్తున్న పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఉరవకొండ నియోజకవర్గంలోని కూడేరు మండలం జయపురంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ పాల్గొని ఇంటింటికీ తిరిగారు. అలాగే రాయదుర్గంలో విప్ కాలవ శ్రీనివాసులు, ఆత్మకూరు మండలంలో ఎమ్మెల్యే పరిటాల సునీత, శెట్టూరు మండలంలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, గార్లదిన్నె మండలంలో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పాల్గొని ప్రజల సమస్యలు తెలుసుకోవడంతోపాటు ప్రభుత్వ పథకాలను విరించారు.

టిడిపి ప్రోగ్రాం కోఆర్డినేటర్‌గా పూల నాగరాజు

అనంతపురం : తెలుగుదేశం పార్టీ ప్రోగ్రాం కోఆర్డినేటర్‌గా పూల నాగరాజును నియమిస్తూ ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు ఉత్తర్వులు జారీ చేశారు. చంద్రబాబు ఆదేశాల మేరకు ఆలూరు నియోజకవర్గ పరిశీలకులు ఎపిఎస్ ఆర్టీసీ రాయలసీమ రీజినల్ ఛైర్మన్ పూల నాగరాజుని నియోజకవర్గ టిడిపి ప్రోగ్రాం కోఆర్డినేటర్‌గా నియమించారు. తనపై ఉంచిన బాధ్యతను పూర్తిస్థాయిలో నిర్వర్తించేందుకు కృషి చేస్తానని పూల నాగరాజు ప్రజాశక్తికి తెలిపారు.

ఐద్వా నగర మహాసభను జయప్రదం చేద్దాం

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

నగరంలోని గణేనాయక్ భవన్‌లో ఈనెల 4వతేదీన నిర్వహించనున్న ఐద్వా 8వ నగర మహాసభను జయప్రదం చేద్దామని ఐద్వా జిల్లా నాయకులు చంద్రిక, అశ్విని బుధవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ఐద్వా రాష్ట్ర కోశాధికారి వి.సావిత్రి ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు తెలిపారు. మహాసభలో ముఖ్యంగా అమ్మాయిలపై అత్యాచారాలు, తల్లికివందనం, పెరుగుతున్న మైక్రో ఫైనాన్స్ అధిక వడ్డీల సమస్యలపై చేయనున్న పోరాటాలపై చర్చించనున్నట్లు తెలిపారు. వీటిని కట్టడి చేయాల్సిన అవసరం ప్రభుత్వం ఉందన్నారు. కావున మహిళలందరూ పాల్గొని నగర మహాసభను జయప్రదం చేయాలని కోరారు.

మున్సిపల్ కార్మికుల నిరసన

ప్రజాశక్తి-గుత్తి

సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) ఆధ్వర్యంలో గుత్తిలో కార్మికులు వినూత్నంగా నిరసన తెలిపారు. ఇందులో భాగంగా మున్సిపల్ కార్యాలయం ఎదుట కార్మికులు అర్ధనగ్నంగా కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగ కార్మికుల యూనియన్ అధ్యక్షుడు సూరిపోగుల రాజా మాట్లాడుతూ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. జీఓ 36 ప్రకారం కనీస వేతనం రూ.29,500 ఇవ్వాలన్నారు. ఆప్కాస్ రద్దు చేస్తే కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు. కార్మికులు మరణిస్తే దహన సంస్కారానికి రూ.20వేలు ఇవ్వాలన్నారు. రిటైర్మెంట్ 62 సంవత్సరాలకి పెంచాలన్నారు. మున్సిపల్ కార్మికులకు తల్లికి వందనంతో పాటుగా అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలను వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగ కార్మికుల యూనియన్ ఉపాధ్యక్షుడు ఎస్ఎ మురళి, సహాయ కార్యదర్శులు నరసింహ, ఆదినారాయణ, నాయకులు సాదిక్, బాబా, శ్రీనివాసులు, మహేష్, నాగరాజు, స్టాలిన్, ఓబులేసు, షరీఫ్, రవి, తదితరులు పాల్గొన్నారు.

అర్ధనగ్నంగా నిరసన తెలుపుతున్న మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు

ఉద్యోగ విరమణ పొందిన సూపర్‌వైజర్‌కు సన్మానం

బెలుగుప్ప : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో ఉద్యోగ విరమణ పొందిన సూపర్‌వైజర్ కోకిల వసంతను వైద్య సిబ్బంది బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కార్తీక్‌కుమార్‌రెడ్డి, టిడిపి జిల్లా కార్యదర్శి బి.మల్లికార్జున, డాక్టర్ ప్రియాంక, డాక్టర్ రాజేంద్రప్రసాద్, పిహెచ్‌ఎన్ ఇఒ విజయ్‌కుమార్, సూపర్‌వైజర్లు వెంకటరమణ సరోజ, రాంబాబు, ఎఎన్‌ఎం రాధమ్మ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

CHANGE OF NAME

1. K. Anand (Old Name), S/O. K. Naganna, Resident: D.no: 1-2-207, Indira Gandhi Nagar, Anantapur City & Dist, A.P. Now Changed SHAIK ANSAR VALI, S/O. K. NAGANNA (New Name).

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE RAYADURG
O. S. No. 209/2023

Between:
K.Eramma ...Plaintiff
&
Pushpa & Others ...Defendants

NOTICE

To,
D1) Pushpa, W/o. Late Rangappa. Shimogga City & Dist.,
D2) Nagaveni, W/o. Pandurangappa. Hasan City & Dist.,
D3) Nagaraju, S/o. Late Ramanna. Dasarahalli, Bangalore City & Dist.,
D4) Renuka, W/o. Shanmukappa, Davanagere City & Dist.,
D5) Rajasekhar, S/o. Late Ramanna. Dasarahalli, Bangalore City & Dist.,
D7) Parvathamma, W/o. Late Pujari Thayappa. Shankar Gowd Street, Muddalapuram, Thayammadevi temple, Hospet City, Vijayanagar Dist.,

Please take notice that the above named plaintiff had filed the above suit against you for Partition and separate possession of her share in the plaint schedule mentioned properties and the same is posted to 25.07.2025 for your appearance. So you are hereby directed to appear before the above Court at 10-30 A.M. on 25.07.2025 either in person or through the Counsel without fail, with all documentary evidence on which you propose to defend in the above matter. If you fails to appear on that day you will be set ex parte and the matter will be determined ex parte.

(By Order of the Court)
SRI C. NAGARAJU
Smt. B. MAMATHA
Advocates, Rayadurg.

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE GOOTY
S.O.P. No: 3/2025

Between:
1. Erambula Suresh Naidu
2. Maddela Sridevi
3. Erambula Sumalatha
4. Erambula Mounika ...Petitioners

And

NIL ...Objectors

NOTICE

పై తెలిపిన వాదులు ఎరాంబుల మీనా కుమారికి చెందిన మెయినాబాదు పోస్టాఫీసు, గుంతకల్లు వారి వద్ద వున్న డిపాజిట్టుపై Succession Certificate కొరకు అర్జీ దాఖలు చేసి యున్నారు. ఎవరికైన ఎటువంటి ఆక్షేపణలు గాని, ఆరోపణలు గాని వున్న యెడల వారు పై తెల్పిన కోర్టు నందు 11-07-2025వ తేదిన ఉదయం 10:30 గంటలకు హాజరై మీ అభ్యంతరములు ఉన్న యెడల తెలుపుకోవలెను.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

S.B.SUBBAIAH,
Advocate, Ananthapuram.
Cell No:9393725919.

IN THE COURT OF THE III ADDL JUNIOR CIVIL JUDGE (Excise Court) ANANTHAPURAMU
O.S. No.970/2023

Between:
Madamanchi Gangadhar Naldu ...Plaintiff
And
Settipalli Nageswara Reddy and another ...Defendants

Notice to the Defendant No:1

To,
D1: Settipalli Nageswara Reddy S/o Late S.Chinnapa Reddy, Business, R/at D.No.6-417, Azad Nagar, Anantapuramu.

పై నెంబరు కేసులో ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తము 08-07-2025వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)
N.P.Sreenivasulu, Advocate,
Ananthapuram. Cell:9440753607

మహారాజశ్రీ తాడిపత్రి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.No.221/2023

Between:
దబ్బర శ్రీనివాసులునాయుడు,
S/o.డి.వెంకటనాయుడు, వయస్సు 28 సం॥లు,
సూరేపల్లి గ్రామం, పుట్లూరు మండలం,
అనంతపురం జిల్లా. ...వాది
మరియు
బండారు సోమశేఖర్, S/o.వెంకటరమణ,
వయస్సు 37 సం॥లు, సెల్ పాయింట్,
Opp. State Bank of India,
Bajar Branch, తాడిపత్రి. ప్రస్తుతం పెద్దన్న గారి పల్లె (V), తలుపుల (M) సత్యసాయి జిల్లా.

ప్రతివాదికి సమను

పై దావాలోని వాది మీపైన పైకోర్టు నందు తన ప్రామిసరీ నోటు బాకీ రాబట్టుకొనుటకు సివిల్ దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీ హాజరు నిమిత్తము కోర్టు వారు మీకు పలుమార్లు సమన్లు పంపినా మీకు ముట్టనందున కోర్టు వారు మీ హాజరు నిమిత్తము **ది.08-07-2025వ** తేదీన వాయిదా వేసి ఉంటున్నాడు. కావున మీరు పై తెలిపిన పైకోర్టు ఎదుట ఉదయం 10.30 గంటలకు హాజరై మీ అభ్యంతరములు తెలుపుకోవచ్చును. లేని యెడల దావాను మీ పరోక్షమందు తీర్మానించబడును.
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

యన్.విజయ భాస్కరరెడ్డి,
ఎ.వి.రమణారెడ్డి,
యన్.నవజీవన్‌రెడ్డి,
వాది పరం వకీల్లు, తాడిపత్రి.

ప్రభుత్వానికి సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లు

'తొలి అడుగు'లో మంత్రి, ఎమ్మెల్యేలు

ప్రజాశక్తి-ఉరవకొండ

సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వానికి రెండు కళ్లు అని ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండలం జయపురం గ్రామంలో బుధవారం 'సుపరిపాలన తొలిఅడుగు-ఇంటింటికీ టిడిపి' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి కేశవ్‌కు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఇందులో భాగంగా మంత్రి ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకోవడంతోపాటు ఆప్యాయంగా పలకరిస్తూ సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయిన సందర్భంగా సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమానికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. ఎక్కడికి వెళ్లినా ప్రజలు సంతోషంగా మంచి ప్రభుత్వం అని చెప్పుతున్నారన్నారు. గత అరాచక పాలన ప్రభుత్వంలో ప్రజలను భయభ్రాంతులను గురి చేశారని తెలిపారు. సంక్షేమం అంటే అన్ని పథకాలు ఆపేసి నాలుగు పథకాలు అమలు చేయడం కాదని, సంక్షేమం ఇస్తూ అన్ని పథకాలు అమలు చేయడం నాయకుని లక్ష్యమన్నారు. గతంలో రూ.3 వేల ఇస్తున్న పెన్షన్‌ను రూ.4వేలకు పెంచిన ఘనత సిఎం చంద్రబాబుకు దక్కుతుందన్నారు. గత ప్రభుత్వం 45 లక్షల మందికి అమ్మఒడి వేస్తే ప్రస్తుత కూటమి ప్రభుత్వం తల్లికి వందనం పేరుతో 67 లక్షల మంది పిల్లలకు రూ.10వేల కోట్లు ఇచ్చామన్నారు. దీంతోపాటు దీపం పథకం, అన్నా క్యాంటీన్లను ప్రారంభించామన్నారు. హంద్రీనీవా కాలువని వెడల్పు చేస్తున్నామన్నారు. గత ఐదేళ్లు విస్మరించిన నాయకులు నేడు అవాకులు, చవాకులు పేలుతున్నారన్నారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జయపురం గ్రామంలోని 55 మందికి రైతులకు 105 రకం కందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల స్థాయి అధికారులు, పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు : రాష్ట్రంలో కూటమి ఏడాది పాలనపై ప్రజల్లో హర్షం వ్యక్తం అవుతోందని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. బుధవారం ఆత్మకూరు మండలం ముట్టాల గ్రామంలో 'సుపరిపాలన తొలిఅడుగు-ఇంటింటికీ టిడిపి' కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఇందులో భాగంగా ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై వివరించారు. ముఖ్యంగా పింఛన్ల పెంపు, ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికివందనం, ఉద్యోగాల కల్పన, రాష్ట్రానికి వస్తున్న పెట్టుబడులపై ప్రజలు ఎంత మేరకు సంతృప్తిగా ఉన్నారో అడిగి తెలుసుకున్నారు. ఆయా అంశాలను మై టిడిపి యాప్‌లో అప్‌లోడ్ చేశారు. అనంతరం గ్రామంలోని సచివాలయంలో రైతులకు కంది విత్తనాలు పంపిణీ చేశారు. అక్కడే మొక్కలు నాటారు. ఎల్ఆర్.జి.-105, ఎల్.ఆర్.జి-52 రకం కందులు అందుబాటులో ఉన్నాయని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే గ్రామంలో గ్రీన్‌కో రాయల విండ్ పవర్ ప్రయివేట్ లిమిటెడ్ సహకారంతో ఏర్పాటు చేసిన రక్షిత తాగునీటి ప్లాంట్‌ను ప్రారంభించారు.

వృద్ధుడితో మాట్లాడుతున్న విప్ కాలవ శ్రీనివాసులు

మహిళకు కరపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

నాయకులు ఇంటింటికీ వెళ్లాలి..

'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమం అనంతరం ఆత్మకూరు మండల కేంద్రంలో పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏడాది కాలంలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఇంటింటికీ వెళ్లి వివరించారు. రాష్ట్రం ఆర్థికంగా కష్టాల్లో ఉన్నా ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. ఇలాంటి సమయంలో మనం చేసిన వాటి గురించి.. అందించిన పథకాల గురించి ఇంటింటికీ వెళ్లి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో బూత్, క్లస్టర్ ఇన్‌ఛార్జులు, మండల పార్టీ అధ్యక్షులు, గ్రామ పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు.

రాయదుర్గం : రాష్ట్రంలోని ప్రతి కుటుంబం ఆనందంగా జీవించాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని విప్ కాలవ శ్రీనివాసులు అన్నారు. 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా గుమ్మఘట్ట మండలం కెపి.కుంట గ్రామంలో ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గిరిమల్లప్ప, కాలవ సన్నన్న, కెపి కుంట రాము, సంజీవ తదితరులు పాల్గొన్నారు.

గుమ్మగట్ట : మండల పరిధిలోని కెపి కుంట గ్రామంలో నిర్వహించిన సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా విప్ కాలవ శ్రీనివాసులు హాజరై ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. ఈకార్యక్రమంలో మండల కన్వీనర్ గిరిమల్లప్ప, క్లస్టర్ ఇన్‌ఛార్జి కాలవ సన్నన్న, కెపి దొడ్డి సర్పంచు నాగరాజు, కార్యదర్శి కొల్లప్ప, వీఆర్వో రమేష్, విఆర్ఎ బద్రి, సర్వేయర్ గంగాధర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

గార్లదిన్నె : సిఎం చంద్రబాబుతోనే సుపరిపాలన సాధ్యమని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన 'సుపరిపాలనలో తొలి అడుగు-ఇంటింటికీ టిడిపి' కార్యక్రమంలో భాగంగా ఎంపి అంబికా లక్ష్మీనారాయణ, టిడిపి జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడుయాదవ్‌తో కలిసి ఇంటింటికీ వెళ్లి టిడిపి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ప్రజలకు వివరించారు. అనంతరం రచ్చకట్ట సమావేశం ఏర్పాటు చేసి ప్రజల నుంచి నేరుగా పలు సమస్యలపై అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎడిసిసి ఛైర్మన్ కేశవరెడ్డి, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నరసానాయుడు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి రామలింగారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి పర్వతనేని శ్రీధర్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం రూరల్ : 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలోని శెట్టూరు మండల కేంద్రంలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పర్యటించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ఏడాది పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా స్థానిక ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించేందుకు డెస్కులు లేవని విద్యార్థులు విన్నవించగా రూ.40లక్షలు సొంత నిధులు వెచ్చించి తెస్తామని హామీ ఇచ్చారు. అలాగే గంటయ్యదొడ్డి గ్రామానికి చెందిన దివ్యాంగుడు గిరికి సొంత నిధులతో పింఛన్ వచ్చేంత వరకూ ఇస్తామని తెలిపారు. అనంతరం పెరుగుపాళ్యం గ్రామంలో పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అబ్జర్వర్ నాగేశ్వర్‌యాదవ్, చౌలం మల్లికార్జున, టీఆర్ తిప్పేస్వామి, గురుప్రసాద్, రామరాజు, లక్ష్మీదేవి రమేష్, కుబేర్ యాదవ్, హనుమంతురెడ్డి, రంగప్ప చౌదరి, మానస, చిత్తప్ప, సర్పంచులు కుమార్, చెన్నకేశవ, సిద్ధారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి నగేష్, తహశీల్దార్ ఈశ్వరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

అనంతపురం : ఒక్కఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చి రాష్ట్రంలో జగన్‌రెడ్డి వినాశనం సృష్టించారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విమర్శించారు. బుధవారం అనంతపురంలోని 39 వ డివిజన్ లక్ష్మీ నగర్‌లో సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికి కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ఏడాది కాలంలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చేపల హరి, రాజారావు, సైపుల్లా, తలారి ఆదినారాయణ, బుగ్గయ్య చౌదరి, జెవెల్ మురళి, రాయల్ మురళి, గాజుల ఆదెన్న, కోనంకి గంగారామ్, గౌస్‌మోదీన్, పోతుల లక్ష్మీనరసింహులు, పిఎల్ఎన్ మూర్తి, కడియాల కొండన్న, బొమ్మినేని శివ, సాకే లక్ష్మీనరసింహ, ఫిరోజ్ అహ్మద్, స్వప్న, సంగా తేజస్విని, సరుపూటి రమణ, డిష్ నాగరాజు, బాలాంజినేయులు, బల్లా పల్లవి, సరళ, సరోజమ్మ, పావురాల శేఖర్, వన్నూరప్ప, గుర్రం నాగభూషణం, రాయల్ మధు, సింగవరం రవి, తదితరులు పాల్గొన్నారు.

పుట్లూరు : మండల పరిధిలోని కొండేపల్లి గ్రామంలో టిడిపి నాయకులు బుధవారం సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి సుదర్శన్‌నాయుడు, బాలరంగయ్య, కోమటికుంట్ల కులశేఖర్‌రెడ్డి, ఓబుళాపురం శీనా, శ్రీపతినాయుడు, బ్రహ్మయ్య, రామాంజి, పెద్దిరాజు, చంద్ర, సూరేపల్లి రామాంజి, ఆదినారాయణరెడ్డి, శివశంకర్‌రెడ్డి, కుళ్లాయప్ప, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

వినతులను స్వీకరిస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

భూ సేకరణ వేగవంతం చేయండి

అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లాలి-వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ వినోద్‌కుమార్

ప్రజాశక్తి-అనంతపురం

జిల్లాలో ఏర్పాటు చేయనున్న పరిశ్రమలు, వివిధ రకాల ప్రగతి పనులకు అవసరమయ్యే భూ సేకరణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ వినోద్‌కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం స్థానిక జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి రెవెన్యూ సెక్టార్, పిజిఆర్ఎస్, ఈ సర్వే, ఆధార్ సీడింగ్, అడంగల్ కరప్షన్, ఆర్ఒఆర్, వెబ్ ల్యాండ్, తదితర అంశాలపై జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఏర్పాటు చేసే వివిధ రకాల పరిశ్రమలు, వివిధ ప్రగతి పనులకు ప్రాధాన్యత ప్రకారం భూకేటాయింపు, భూ సేకరణ వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఎనర్జీ శాఖ పరిధిలో చేపడుతున్న ప్రాజెక్టులు, రెనెవబుల్ ఎనర్జీ ప్రాజెక్టు, ఇతర ప్రాజెక్టులకు సంబంధించి భూ సేకరణ త్వరితగతిన చేపట్టాలన్నారు. జిల్లాలో ఎక్కువ పరిశ్రమలు ఏర్పాటు అయితే ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, తలసరి ఆదాయం పెరుగుతుందన్నారు. రీసర్వేకి సంబంధించి మండల సర్వేయర్, విలేజ్ సర్వేయర్లను పూర్తిగా ఉపయోగించుకోవాలని, మండల తహసీల్దారులు వారితో పనులు చేయించాలని, పిజిఆర్ఎస్ (ప్రజా సమస్యల పరిష్కార వేదిక) అర్జీలను సంబంధిత మండల తహసీల్దారులు,సంబంధిత శాఖల అధికారులు ప్రతి ఒక్కరూ క్షేత్రస్థాయికి వెళ్లాలి పరిశీలించినట్లు క్షేత్రస్థాయికి వెళ్లినట్లు ఆధారాలు ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కాన్ఫరెన్స్‌లో డిఆర్ఒ ఎ.మలోల, కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్లు యుగేశ్వరిదేవి, రియాజుద్దీన్, పిజిఆర్ఎస్ తహశీల్దార్ వాణిశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ వినోద్‌కుమార్

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి

ఆర్‌డిఒ వసంతబాబు, డీఎస్పీ రవిబాబు

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం టౌన్

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని ఆర్‌డిఒ వసంతబాబు, డీఎస్పీ రవిబాబు సూచించారు. బుధవారం స్థానిక రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో డివిజినల్ స్థాయి ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చట్టాలను అమలు చేయడంలో ఎవరూ నిర్లక్ష్యంగా వ్యవహరించకూడదన్నారు. ఎదైనా సమస్య ఉత్పన్నమైనప్పుడు తక్షణమే చర్యలకు పూనుకోవాలన్నారు. ఎంపిపి మారుతమ్మ మాట్లాడుతూ అంబేద్కర్ భవనానికి మంజూరు చేసిన నిధులు రద్దయ్యాయన్నారు. గుమ్మఘట్ట ఎంపిపి భవాని మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. విజిలెన్స్ మానిటరీ కమిటీ సభ్యులు మోహన్ మాట్లాడుతూ ముద్దినాయనపల్లి ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలకు రూ.5.47కోట్లు కేటాయించగా ఐటిడిఎ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని, ఎస్సీ, ఎస్టీ కేసులో బాధితులకు రూ.35లక్షలు మంజూరైందని గుర్తు చేశారు. అలాగే నూతిమడుగు రెసిడెన్షియల్ పాఠశాలకు రూ.7.50 కోట్లు స్కూల్ ఎడ్యుకేషన్ కమిషనర్ దగ్గర ప్రతిపాదన పెండింగ్‌లో ఉందన్నారు. ఈసమావేశంలో జెడ్పీటీసీ గుద్దెళ్ల నాగరాజు, డివిజన్ పరిధిలోని తహశీల్దార్లు, ఎంపిడిఒలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఆర్‌డిఒ వసంత్‌బాబు

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోండి

యాడికి : పరిసరాల పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యం బాగుంటుందని ఇఒఆర్‌డి శశికళ సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని కుంటలో పర్యటించిన ఇఒఆర్‌డి పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా కుంటలో ఏర్పాటు చేసుకున్న వ్యాపార సముదాయాల యజమానులు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. చెత్త ఎక్కడపడితే అక్కడ వేయరాదన్నారు. వారి సముదాయాల్లో చెత్తను నిల్వ ఉంచుకుని పంచాయతీ సిబ్బందికి అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

కుళ్లాయిస్వామిని దర్శించుకున్న తహశీల్దార్, ఎంపిడిఒ

ప్రజాశక్తి-నార్పల

మండల పరిధిలోని గూగూడు గ్రామంలో వెలసిన కుళ్లాయిస్వామి ఉత్సవాల్లో భాగంగా తహశీల్దార్ అరుణకుమారి, ఎంపిడిఒ మమతాదేవి బుధవారం దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం కుళాయిస్వామి దర్శనానికి వచ్చిన భక్తుల ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఆలయ పరిసరాల్లో భక్తుల ఇబ్బందులను గుర్తించిన తహశీల్దార్, ఎంపిడిఒ ప్రత్యేకంగా క్యూలైన్లను ఏర్పాటు చేసి ఆలయ పరిసరాల్లో ఇబ్బంది లేకుండా చేశారు. అదేవిధంగా స్వామి దర్శనానికి వెళ్లే భక్తులకు అగ్నిగుండం సెగ తగలకుండా ఎస్ఐ సాగర్ ప్రత్యేకంగా బారికేడ్లను అడ్డంగా ఉంచారు. దర్శనానికి చిన్నపిల్లల తల్లులు, వృద్ధులకు ప్రత్యేకంగా క్యూలైన్ ఏర్పాటు చేశారు. బ్రహ్మోత్సవాల్లో ప్రధాన ఘట్టాలైన చిన్న సరిగెత్తు, పెద్ద సరిగెత్తు అగ్నిగుండ ప్రవేశం జలధి కార్యక్రమాల్లో భక్తుల కోసం చేపట్టాల్సిన ఏర్పాట్లపై ఆలయ కార్యనిర్వహణాధికారి సాకేతపురం శోభతో చర్చించారు. గూగూడులో ఎక్కడికక్కడ సీసీ కెమెరాలు డ్రోన్ కెమెరాలతో భద్రత ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నట్లు సీఐ కౌలుట్లయ్య, ఎస్ఐ సాగర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇఒఆర్‌డి శైలజారాణి, విఆర్ఒ వంశీకృష్ణారెడ్డి, ఎంపిడిఒ కార్యాలయ సిబ్బంది రవీందర్‌నాథ్‌రెడ్డి, జగన్నాథ్‌రెడ్డి, కార్యదర్శులు శ్రీనివాసులు, కీర్తన, ఎంపిటిసి రాజారెడ్డి, జెడ్పీ మాజీ కోఆప్షన్ జాఫర్‌వలి, టిడిపి నాయకులు ఓబులేసు, తదితరులు పాల్గొన్నారు.

స్వామిని దర్శించుకుంటున్న తహశీల్దార్, ఎంపిడిఒ

పొలాల్లో మొక్కలు నాటాలి

ప్రజాశక్తి-పెద్దపప్పూరు

వర్షాకాలన్ని దృష్టిలో ఉంచుకుని రైతుల పొలాల్లో మొక్కలు నాటాలని ఎంపిడిఒ శకుంతలమ్మ సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో ఎపిడి పుల్లారెడ్డి ఆధ్వర్యంలో ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద మొక్కల కోసం దరఖాస్తు చేసుకున్న రైతులందరికీ మొక్కలు మంజూరైనట్లు తెలిపారు. మండలంలో 29 మంది రైతులు దాదాపు 84 ఎకరాల్లో మొక్కలు పెంచేందుకు దరఖాస్తు చేసుకున్నారన్నారు. వారందరూ మొక్కలు నాటేటట్లు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ప్రతి ఇంటి వద్ద కంపోస్ట్ పిట్ ఏర్పాటు చేసుకునే అవగాహన కల్పించాలన్నారు. నీటిని నిల్వ చేసేందుకు కమ్యూనిటీ సోక్‌పిట్ల నిర్మాణాలను పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇసి సూర్యనారాయణరెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్లు భాస్కర్‌రెడ్డి, నాయక్, ఫీల్డ్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అధికారులు

పాఠశాలకు తాళం

103 మంది విద్యార్థులకు ఒకే ఉపాధ్యాయుడు-తల్లిదండ్రుల ఆందోళన

ప్రజాశక్తి-రాయదుర్గం

పాఠశాలలో 103 మంది విద్యార్థులకు కేవలం ఒక ఉపాధ్యాయుడు మాత్రమే ఉండటాన్ని నిరసిస్తూ గ్రామస్తులు బుధవారం పాఠశాల భవనానికి తాళం వేసిన ఘటన బుధవారం డి.హీరేహాల్ మండలం మలపనగుడి గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. పాఠశాలలో ఐదు తరగతులకు కలిసి 107 మంది విద్యార్థులు ఉన్నారు. అయితే ఐదుగురు ఉపాధ్యాయులు ఉండాల్సి ఉండగా ముగ్గురు మాత్రమే ఉపాధ్యాయులు ఉన్నారు. వీరిలో ఒకరు మెటర్నిటీ లీవు తీసుకోగా మిగిలిన ఇద్దరిలో ఒకరు అనంతపురం నుంచి సక్రమంగా పాఠశాలకు రావడంలేదని.. కేవలం ఒకరితోనే పాఠశాల కొనసాగుతోందని గ్రామస్తులు ఆరోపించారు. దీంతో విద్యార్థులకు బోధన సక్రమంగా జరగడం లేదన్నారు. ఈ విషయమై మండల విద్యాశాఖ అధికారి, మండల పరిషత్ అభివృద్ధి అధికారికి విజ్ఞప్తి చేసిన ఎలాంటి ఫలితం లేదన్నారు. చేసేది లేక పాఠశాలకు తాళం వేసినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచు రుద్రేశ్, పాఠశాల కమిటీ అధ్యక్షులు ఉమేష్, దుర్గన్న, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న తల్లిదండ్రులు

అరటి పరిశోధన కేంద్రం ఏర్పాటుకు స్థల పరిశీలన

ప్రజాశక్తి-తాడిపత్రి రూరల్

అరటి సంబంధించి టిష్యూకల్చర్ మొక్కల ఉత్పత్తి, పరిశోధన కోసం పరిశోధన కేంద్రం ఏర్పాటు కోసం బుధవారం మండలంలోని భోగసముద్రం, తలారి చెరువు, వెంకటాంపల్లి గ్రామాల్లో అనుకూలమైన స్థలాలను కలెక్టర్ వినోద్‌కుమార్ పరిశీలించారు. టిష్యూ కల్చర్ మొక్కల ఉత్పత్తి, పరిశోధన కోసం పరిశోధన కేంద్రం ఏర్పాటు చేయాలన్న ప్రభుత్వ ఆదేశాలతో ఆర్‌డిఒ కేశవనాయుడు, జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఉమాదేవితో కలిసి పలు గ్రామాలో పర్యటించారు. సుమారు 50 ఎకరాల్లో అరటి టిష్యూ కల్చర్ ఏర్పాటుకు అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. సుమారు నాలుగు గంటల పాటు స్థల పరిశీలన కోసం కలియతిరిగారు. ఆయా ప్రాంతాల్లో జంతువుల సంచారం, నీటి సౌకర్యం విద్యుత్ సరఫరా, రోడ్డు వసతి, నేల సామర్థ్యం, వాతావరణ పరిస్థితులు అనుకూలతల పైన పరీక్షలు తదితర అంశాలపై అధ్యయనం చేసి వాటి స్థితిగతులను నివేదిక రూపంలో తనకు సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి తహశీల్దార్ సోమశేఖర్, మండల సర్వేయర్ రామ్మోహన్, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

మ్యాప్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ వినోద్‌కుమార్

'ఉపాధి' కూలీల సంఖ్య పెంచండి : ఎపిఒ

పుట్లూరు : మండలంలోని అన్నిగ్రామాల్లో ఉపాధి హామీ పనుల్లో కూలీల సంఖ్య పెంచాలని ఎపిఒ తులసీప్రసాద్ సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎపిఒ మాట్లాడుతూ ప్రతి పంచాయతీలో ఉపాధి పనులు కల్పించాలన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో ఫారంపాండ్ పనులు చేయాలన్నారు. కూలీలకు కనీస వేతనం రోజుకి రూ.300 వచ్చేవిధంగా చూడాలన్నారు. అలాగే సోక్‌పిట్‌లు, ఇంకుడు గుంతలు, హార్టికల్చర్ లిస్టు తయారు చేయాలని, పశువుల షెడ్లపనులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇసి అంజనకుమార్, టిఎలు, ఎఫ్ఎలు, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

పచ్చపురుగు నివారణకు చర్యలు

అనంతపురం : వేరుశెనగలో పచ్చపురుగు నివారణకు మొదటి దశలో వేపనూనెలో సర్ఫ్‌ను కలిపి పిచికారీ చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి వెంకటకుమార్ సూచించారు. బుధవారం కొడిమి, నరసనాయునికుంట గ్రామం రైతు సేవా కేంద్రం పరిధిలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా సాగులో మెళకువలు, తెగుళ్ల నివారణపై అవగాహన కల్పించారు. అనంతరం కంది, ఆముదం, మొక్కజొన్న పంటలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రైతు శిక్షణ కేంద్రం నుంచి వ్యవసాయ అధికారిణి రూమనా బేగం, వ్యవసాయ విస్తరణాధికారి మల్లికార్జున, భాగ్యశ్రీ, అలేఖ్య, బి.మురళీకృష్ణ, రైతులు, బీమా ప్రతినిధులు రఫీ, గ్రామ ఉద్యాన సహాయకులు రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

అవగాహన ఒప్పందం

ప్రజాశక్తి-అనంతపురం

అనంతపురం విశ్వవిద్యాలయం పరిధిలోని విద్యార్థులకు ఫ్యూచర్ స్కిల్స్, క్వాంటమ్ కంప్యూటింగ్‌లో తర్ఫీదు ఇవ్వటానికి తెలంగాణలోని అడ్వంట్ గ్లోబల్ ఫౌండేషన్‌తో అనంతపురం జెఎన్‌టియు అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఈ సందర్భంగా బుధవారం స్థానిక జెఎన్‌టియులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉపకులపతి హెచ్.సుదర్శనరావు మాట్లాడుతూ సిఎం చంద్రబాబు ఆధ్వర్యంలో అమరావతిలో క్వాంటమ్ వ్యాలి ఏర్పాటు చేసిందన్నారు. రాష్ట్రంలో మొట్టమొదటగా అనంతపురం జెఎన్‌టియు కూడా ఆ దిశగా ముందడుగు వేసిందన్నారు. విద్యార్థులు మంచి ఉన్నతమైన, ఇండస్ట్రీ నైపుణ్యానికి సంబంధించిన కార్యక్రమాలను విద్యార్థులు ఉపయోగించుకుని ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఎస్.కృష్ణయ్య, ఒఎస్‌డి విసి ఎన్.దేవన్న, యూనివర్సిటీ డైరెక్టర్లు ఎస్‌వి సత్యనారాయణ, పిఆర్ భానుమూర్తి, వైశాలి ఘోర్పడే, జివి సుబ్బారెడ్డి, పి.సుజాత, పద్మ సువర్ణ, ఆర్.కిరణ్మయి, నాగప్రసాద్ నాయుడు, బి.దుర్గాప్రసాద్, బి.ఈశ్వర్‌రెడ్డి, ఎ.సురేష్‌బాబు, ఎపి శివకుమార్, కళాశాల ప్రిన్సిపాల్ పి.చెన్నారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఎస్.వసుంధర, టి.నారాయణరెడ్డి, ఎస్.అరుణమస్తాని, బి. ఓంప్రకాష్, శ్రీనివాసులు, శారద, తదితరులు ఆన్ లైన్ ద్వారా పాల్గొన్నారు.

ఒప్పంద పత్రాలను చూపుతున్న జెఎన్‌టియు విసి, సిబ్బంది

నేరాలు ఘోరాలు

వ్యక్తి ఆత్మహత్య

గుత్తి : గుత్తి రైల్వే జంక్షన్ పరిధిలోని గుంతకల్లు మండలం తిమ్మాపురం గ్రామ సమీపంలో బుధవారం రైలు కిందపడి గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. జిఆర్‌పి పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. తిమ్మాపురం గ్రామ సమీపంలోని ఆంజనేయస్వామి ఆలయం వెనకవైపు రైలు కిందపడి వ్యక్తి ఈ అఘాయిత్యానికి పాల్పడినట్లు తెలిపారు. మృతుడు 45 నుంచి 50ఏళ్లలోపు వయస్సు ఉంటుందని చెప్పారు. ఘటనా స్థలాన్ని జిఆర్పీ పోలీసులు పరిశీలించారు. మృతదేహాన్ని గుత్తి ప్రభుత్వాసుపత్రిలోని మార్చురీ గదిలో ఉంచామన్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

పేకాట జూదరుల అరెస్టు

బొమ్మనహాల్ : మండల పరిధిలోని చంద్రగిరి గ్రామంలో పేకాట ఆడుతున్న 8 మందిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ నబిరసూల్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు.. చంద్రగిరి గ్రామంలో పేకాట ఆడుతున్నట్లు అందిన సమాచారం మేరకు దాడి చేసి పేకాట ఆడుతున్న నిందితులను అరెస్టు చేయడంతోపాటు 56 పేకముక్కలు, రూ.7,500 నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

గ్రామసభల్లో సమస్యల ఏకరువు

ప్రజాశక్తి-బొమ్మనహాల్

మండలంలోని కొలగానహళ్లి గ్రామంలో ఉన్న ఆర్టీటీ పాఠశాలలో సర్పంచు శృతి ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామసభలో సమస్యల పరిష్కారంపై అధికారులను నిలదీశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామానికి వచ్చే శివరామిరెడ్డి తాగునీటి పైపు పగిలిపోయి 8 నెలలు అవుతున్నా పట్టించుకునే నాథుడే లేకుండా పోయాడన్నారు. అలాగే గ్రామంలో దోబీఘాట్ నిర్మించాలని, డ్రెయినేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని, విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలని, రాయదుర్గం నుంచి వయా గుడిసెలపల్లి మీదుగా ఎలంజి మైలాపురం కొలగానల్లి లింగదహాల్ మీదుగా రంగాపురం బస్సు నడపాలని గ్రామస్తులు మూకుమ్మడిగా అధికారులను నిలదీశారు. అలాగే పంచాయతీ కార్యాలయం శిథిలావస్థలకు చేరుకుందని వెంటనే నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు ప్రభాకర్‌రాయుడు, అనంతరాజు, పంచాయతీ కార్యదర్శి అశోక్, గ్రామస్తులు పాల్గొన్నారు.

యాడికి : మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచు పండు అనురాధ అధ్యక్షతన ఇన్‌ఛార్జి ఇఒ శశికళ ఆధ్వర్యంలో బుధవారం గ్రామసభ నిర్వహించారు. ఇందులో భాగంగా పలు కాలనీల ప్రజలు వీధిలైట్లు, పారిశుధ్యం, తాగునీటి సమస్యలపై ఏకరువు పెట్టారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచు కాసా చంద్రమోహన్, హౌసింగ్ ఎఇ లోకేష్, ఎపిఎం చంద్రశేఖర్, వార్డు మెంబర్లు గుంత తిరుపతి, అవుకు రాజు పాల్గొన్నారు.

పామిడి : డిప్యూటీ మండల పరిషత్ డెవలప్‌మెంట్ అధికారి దామోదర్‌రెడ్డి అధ్యక్షతన బుధవారం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామసభ నిర్వహించారు. ఇందులో భాగంగా పలు సమస్యలు, అభివృద్ధిపై చరించారు. ఈ కార్యక్రమంలో ఇఒ అశ్వర్థనాయుడు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

సభలో పాల్గొన్న అధికారులు, ప్రజలు

విద్యామిత్ర కిట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

విద్యామిత్ర కిట్లు పంపిణీ

బ్రహ్మసముద్రం : మండలం పరిధిలోని పాలవెంకటాపురం పాఠశాలలో టిడిపి మండల నాయకుడు పాలబండ్ల సురేంద్ర, ప్రధాన ఉపాధ్యాయుడు శ్రీనివాసులుతో కలిసి విద్యార్థులకు బుధవారం సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యామిత్ర కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కమిటీ ఛైర్మన్ గంగన్న, టీడీపీ నాయకులు శివయాదవ్, బాలకృష్ణ, వినయ్, నరసింహులు, వార్డ్ మెంబర్ ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

తప్పుడు కేసులకు భయపడం : గౌని

రాయదుర్గం : తప్పుడు కేసులు పెడితే భయపడేది లేదని బిసివై పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు గౌని ప్రతాప్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో అన్నారు. గత ఆదివారం నెల్లూరు జిల్లా కరేడులో ఇండో సోలార్ ప్రాజెక్ట్ కోసం రైతుల భూములను బలవంతంగా తీసుకోవాలన్న ప్రయత్నాం తిప్పి కొట్టడానికే హైవేపై వేలాది మంది స్థానికులతో కలిసి ధర్నా చేసేందుకు తమ పార్టీ అధినేత రామచంద్రయాదవ్ యత్నిస్తే పోలీసులు అక్రకమంగా ఎ-1గా చేర్చి 38 మంది రైతులపై కేసులు పెట్టడం బాధాకరమన్నారు. అక్రమ కేసులతో భయపడేది లేదని, రైతులకు అండగా ఉంటామన్నారు.

పంటల బీమా చేసుకోండి

ప్రజాశక్తి-సోమందేపల్లి

మండలంలోని రైతులు తాము సాగు చేసిన పంటలకు తప్పనిసరిగా సకాలంలో పంటల బీమా చేసుకొని ప్రభుత్వం అందించే పంట బీమా ను సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి విజయభారతి పేర్కొన్నారు. బుధవారం చాలాకూరు, కేతగాని చెరువు గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో అలేఖ్య టిడిపి నాయకులు లోకేంద్ర, మాజీ సర్పంచి రామాంజి, అశోక్, సర్పంచి లలిత లక్ష్మి నరసప్ప, విఎఎ గౌరీదేవి, విఎఎస్ ప్రసాద్, ఫీల్డ్ అసిస్టెంట్ ఈశ్వర్ తదితరులతో పాటు రైతులు పాల్గొన్నారు

టిడిపి కార్యకర్తకు ఆర్థికసాయం

కళ్యాణదుర్గం రూరల్ : లివర్ సమస్యతో బాధపడుతున్న శెట్టూరు మండలం యాటకల్లు గ్రామానికి చెందిన టిడిపి వార్డు మెంబర్ ధనలక్ష్మి భర్త బాబుకు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు బుధవారం రూ.10వేలు ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం రామ్మోహన్‌చౌదరి, పరిశీలకులు నాగేశ్వర్‌యాదవ్, మార్కెట్ యార్డు ఛైర్‌పర్సన్ గోళ్ల లక్ష్మీదేవి రమేష్, మార్కెట్ యార్డు డైరెక్టర్లు కుబేర్ యాదవ్, ధనుంజయ నాయక్, గ్రామ కన్వీనర్ చంద్రమోహన్, గ్రామ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

బాధితుడిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

బదిలీ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న అతిథులు

బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం

బ్రహ్మసముద్రం : మండలం పరిధిలోని కోనాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పని చేస్తూ బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులు ఈశ్వరయ్య, నారాయణ, వెంకటేశులు, తిమ్మయ్యను సంతేకొండాపురం సర్పంచు మల్లెల వనితామల్లికార్జున, గ్రామపెద్దల ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు మల్లికార్జున, పాఠశాల కమిటీ ఛైర్మన్ సోమశేఖర్, మాజీ ఎంపిటిసి కరేగౌడ, మాజీ సర్పంచు దండు సత్యనారాయణ, మాజీ ఎంపిటిసి గంగాధారప్ప, మార్కెట్ యార్డ్ సభ్యులు విరూపాక్షి, ఉపాధ్యాయులు తిరుపాల్‌నాయక్, రమేష్, బాలాజీ, జయలక్ష్మి, ప్రసన్న లక్ష్మి, కృష్ణప్రసాద్, శివశంకర్, హరికృష్ణ, నాయకులు నల్లమల్ల చంద్రశేఖర్, అక్కన్న, రామాంజి, ఎర్రిస్వామి కరేగౌడ, తిప్పేస్వామి, లక్ష్మన్న, హనుమంతురాయుడు, వెంకి, తదితరులు పాల్గొన్నారు.

యాడికి : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పని చేస్తూ బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులను ప్రధానోపాధ్యాయులు సీతారామాంజనేయులు ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సత్కరించారు. అలాగే కొత్తగా వచ్చిన ఉపాధ్యాయులకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు భాస్కర్‌రెడ్డి, మండల విద్యాధికారి కాశప్ప, పూర్వ ప్రధానోపాధ్యాయురాలు విజయమ్మ, నాగన్న, విశ్వనాథ్, శ్రీనివాస్‌యాదవ్, రవికుమార్, శ్రీదేవి, మంజుల, రామకృష్ణారెడ్డి, రియాజ్, రాజశేఖర్‌నాయుడు, రాజు, సాంబశివారెడ్డి, జయ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలి

ధర్నా చేస్తున్న పిడిఎస్‌యు నాయకులు

రాయదుర్గం : పెండింగ్‌లో ఉన్న రూ.4,200 కోట్ల ఫీజు రీయింబర్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్‌యు) జిల్లా ప్రధాన కార్యదర్శి జి.వీరేంద్రప్రసాద్, ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్ డిమాండ్ చేశారు. ఈమేరకు బుధవారం పిడిఎస్‌యు ఆధ్వర్యంలో పట్టణంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫీజు రీయింబర్‌మెంట్ బకాయిలు చెల్లించడంతోపాటు ఉన్నత చదువులు చదువుకోవడానికి అడ్డుగా ఉన్న జీవో 77ను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా కోశాధికారి బండారు శంకర్, రాయదుర్గం కన్వీనర్ మహేంద్ర, తేజ, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులపై పనిభారం తగదు : ఎస్‌టియు

ప్రజాశక్తి-అనంతపురం

ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన విద్యాశక్తి కార్యక్రమాన్ని బడి పనివేళల తర్వాత ఉపాధ్యాయులపైన రుద్దడం సరికాదని ఎస్‌టియు జిల్లా అధ్యక్షుడు ఎన్.రమణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.రామాంజనేయులు బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గతేడాదిలో పదవ తరగతికి వంద రోజుల కార్యాచరణ చేసిన ఉపాధ్యాయులకు ఇంత వరకూ సిసిఎల్ వాడుకోటానికి ఉత్తర్వులు ఇవ్వలేదన్నారు. పలుదఫాలుగా సంఘ పక్షాన డిఇఒకి వినతిపత్రం ఇచ్చినప్పటికీ పలు దఫాలుగా గుర్తు చేసినప్పటికీ త్వరలో ఉత్తర్వులు ఇస్తామని చెపుతున్నారే తప్ప ఇవ్వలేదన్నారు. డిఇఒ ఇప్పటికైనా స్పందించి తప్పక ఉత్తర్వులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.



పోస్టర్‌ను విడుదల చేస్తున్న వైసిపి నాయకులు

వైసిపిని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యం

మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర్‌రెడ్డి

ప్రజాశక్తి-ఉరవకొండ

వైసిపిని బలోపేతం చేసి రానున్న ఎన్నికల్లో అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా పని చేద్దామని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర్‌రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం ఉరవకొండలోని వీరశైవ కళ్యాణ మండపంలో వైసిపి విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా 'రీకాల్ చంద్రబాబు' అనే పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై ఎప్పటికప్పుడు ప్రభుత్వాన్ని ఎండగడుతూ ప్రజల కోసం పోరాటాలు చేద్దామన్నారు. 2024లో 40శాతం ఓట్లు సాధించినా ఎక్కడా వెనక్కి తగ్గలేదన్నారు. రైతాంగ సమస్యలు, విద్యుత్ ఛార్జీల పెంపు, ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం నిరంతరంగా పోరాటాలు చేస్తున్నామన్నారు. జగన్‌పై టిడిపికి ఫోబియా ఏర్పడిందన్నారు. పోలీసు వ్యవస్థను అడ్డుపెట్టుకుని అధికార పార్టీ నేతలు దుర్వినియోగం చేస్తున్నారని మండిపడ్డారు. కావున పార్టీని బలోపేతం చేసి మళ్లీ అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యమన్నారు. అనంతరం వైసిపి అనుబంధ సంఘాల అధ్యక్షులకు నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, అనంతపురం పార్లమెంట్ పరిశీలకులు నరేష్‌కుమార్‌రెడ్డి, యువజన జోనల్ ఇన్‌ఛార్జి యువనేత వై.ప్రణయ్‌రెడ్డి, నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

8న కలెక్టర్, ఆర్‌డిఒ కార్యాలయాల ఎదుట ధర్నా

ప్రజాశక్తి-శింగనమల

చేతివృత్తుదారుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 8వతేదీన అనంతపురంలోని కలెక్టర్, ఆర్‌డిఒ కార్యాలయం వద్ద నిర్వహించనున్న ధర్నాకు చేతి వృత్తిదారులు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని చేతివృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు సి.లింగమయ్య పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో చేతి వృత్తిదారుల సమాఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా 56 కుల, బృత్తుల కార్పొరేషన్లను ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారానికి నిర్వహించనున్న ధర్నాలో చేతివృత్తిదారులు పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు బంగారు బాషా, రజక వృత్తిదారుల సమాఖ్య జిల్లా అధ్యక్షులు సి.నాగప్ప, నాయీబ్రాహ్మణ వృత్తిదారుల సమాఖ్య నగర అధ్యక్షులు గోవిందరాజులు, గొర్లమేకల పెంపకదారుల సంఘం నాయకులు బండి వెంకట్రాముడు, సి.రాము, గౌరవాధ్యక్షులు ఈశ్వరమ్మ, నగర అధ్యక్షులు టిసి భూషణ, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న చేతివృత్తిదారులు సమాఖ్య నాయకులు